





# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

మంగళవారం 26 ఆగస్టు 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# ఆక్స్‌ఫర్డ్‌లా ఓయూ!

- విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దాం
- ఓయూ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీ
- వర్సిటీకి ఏమేమి కావాలో ప్రణాళిక తయారు చేయండి
- డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ పెట్టండి
- అక్కడికక్కడే అన్ని సమస్యల పరిష్కారానికి జీవోలు జారీ చేయిస్తా
- ఓయూ, తెలంగాణ మధ్య విడదీయలేని సంబంధం ఉందన్న సీఎం
- 15 రోజుల్లో కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తామని వెల్లడి
- రెండు హాస్టళ్లు ప్రారంభించిన సీఎం, మరో రెండు హాస్టళ్లకు శంకుస్థాపన



**హైదరాబాద్**

ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల మాదిరి తీర్చిదిద్దుదామని అన్నారు. ఓయూను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ఆదేశించారు. ఓయూకు ఎంత ఇచ్చినా తక్కువేనంటూ, ఏమేమి కావాలో ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ ఏర్పాటు చేస్తే వస్తానని, అధ్యాపక ఉద్యోగాల సమస్యతో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి అక్కడే వెంటనే జీవోలు జారీ చేయిస్తానని చెప్పారు. సోమవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించిన పీజీ విద్యార్థుల దుందుభి, ఇంజనీరింగ్ విద్యార్థుల భీమా హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించనున్న మరో రెండు హాస్టల్ భవనాలకు, రూ.10 కోట్ల - మిగతా2లో



## పీఎం, సీఎంలు జైళ్ల నుంచి పాలిస్తారా?

- విలువల స్థాయి పెంపునకే రాజ్యాంగ సవరణ బిల్లు
- భిన్న కారణాలతో జైలుకెళ్లిన నేతలంతా రాజీనామాలు చేశారు
- నిస్సిగ్గుగా అక్కడి నుంచే పాలించే సంస్కృతి రెండేళ్లుగా మొదలైంది
- సోహ్రాబుద్దీన్ కేసులు కొట్టివేసే వరకు నేను ఏ పదవీ తీసుకోలేదు
- ఏఎన్ఐ ఇంటర్వ్యూలో అమిత్‌షా

7లో

# గగనసింహాలకు బై బై!



- ఆరుదశాబ్దాలు అద్వితీయ సేవలు అందించిన మిగ్%-%21 యుద్ధవిమానాలు
- చివరిసారిగా దిగ్గజ లోహవిహంగాలతో వైమానిక విన్యాసాలు చేసిన ఫైటర్‌జెట్ పైలట్లు
- వచ్చే నెలలో మిగ్ సేవలకు గౌరవప్రదంగా పరిసమాప్తి పలకనున్న వాయుసేన

**బికనీర్, మహానగర్**

దశాబ్దాలపాటు భారత గగనతలాన్ని శత్రుదుర్భేద్యంగా మార్చి కంటికి రెప్పలా కాపాడిన మిగ్–21 రకం యుద్ధవిమానాలు ఇక శాశ్వత విశ్రాంతి తీసుకునే సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో చివరిసారిగా వీటిని ఫైటర్‌జెట్ పైలట్లు తమ విధి నిర్వహణ కోసం వినియోగించుకున్నారు. సోమవారం రాజస్తాన్‌లోని బికనీర్‌లో ఉన్న నాల్ ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్ గగనతలంపై వైమానిక విన్యాసాలు పూర్తిచేశారు. వీటికి వీడ్కోలు సూచికగా ఇప్పటికే ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ ఒక్కరే మిగ్%-%21ను నడిపి అలా గగనవీధిలో చక్కర్లు కొట్టివచ్చారు. ఏకంగా 62 సంవత్సరాలపాటు సేవలందించిన దిగ్గజ వాయుసేన విమానాలకు గౌరవప్రదంగా వీడ్కోలు పలికేందుకు భారత - మిగతా7లో



## యూరియా పాపం కేంద్రానిదే

- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు
- రైతులకు మంత్రి తుమ్మల బహిరంగ లేఖ
- ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి 1,69,325 టన్నులను కేటాయిస్తే.. 1,06,852 టన్నుల మేర సరఫరా జరిగింది
- యూరియా విషయంలో సోషల్‌మీడియాలో బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోంది

## రేవంత్, మోదీల మధ్య లోపాయికారీ ఒప్పందం

ఇద్దరూ కలిసి రాహుల్‌ని దెబ్బతీయడం ఖాయం
భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని, ఇది తెలంగాణ భవిష్యత్‌కు ప్రమాదకరమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపాలు... తెలంగాణకు ద్రోహం చేయడంలో కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో - మిగతా2లో



## కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించాలి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్

**నిజామాబాద్**

కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒక్కటి కాదని నిరూపించుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు 'ఓటుకు నోటు' వ్యవహారం నుంచి, భారత రాష్ట్ర సమితి నాయకులు - మిగతా2లో

## ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ శాసనసభ



- ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ శాసనసభ
- విపక్షాలకూ స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం..
- 'దేశ లెజిస్లేటివ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు.. విఠల్‌బాయి పటేల్‌దే
- ఆయన న్యాయవాద వృత్తిలో, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్ర మరువలేనిది.
- అఖిల భారత స్పీకర్ల సదస్సులో గడ్డం ప్రసాద్

**న్యూఢిల్లీ/వికారాబాద్**

ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ శాసనసభను నిర్వహిస్తున్నామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చెప్పారు. అధికార పక్షంతోపాటు ప్రతిపక్షాలకు సైతం స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామన్నారు. సోమవారం ఢిల్లీలో అఖిల భారత స్పీకర్ల సదస్సులో ఆయన ప్రసంగించారు. తొలి శాసన సభాపతిగా విఠల్‌బాయి పటేల్ వారసత్వాన్ని, విలువలను కొనసాగించాల్సిన అవసరముందని చెప్పారు. 'దేశ లెజిస్లేటివ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు.. విఠల్‌బాయి పటేల్‌దే.. ఆయన న్యాయవాద వృత్తిలో, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్ర మరువలేనిది. 1925లో బ్రిటిష్ వలస పాలనలో విఠల్‌బాయి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా - మిగతా2లో



## ఒత్తిడి పెరిగినా భరిస్తాం

- రైతులు, పశు పోషకులు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాలపై రాజీ పడం
- ఆర్థిక ప్రయోజనాల చుట్టూ ప్రపంచ రాజకీయాలు తిరుగుతున్నాయి
- రక్షణ, శక్తికి మారుపేరుగా నిలిచిన 'సుదర్శన చక్రధారి శ్రీకృష్ణుడు
- అమెరికా 50% సుంకాల అమలుపై ప్రధాని నరేంద్ర మోదీ

7లో

# బీజేపీ,బీఆర్ఎస్ రెండూ ఒకటే

ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోలేదు.
డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి విమర్శ.

**ఆగస్టు 25 అక్షర రేఖ ఆదిలాబాద్ ప్రతినిధి** బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటేనని ప్రజాసంక్షేమాన్ని ఎవరు పట్టించుకోలేదని డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి అన్నారు. సోమవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో దాదాపు 20 వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్టు డిసిసిబి చైర్మన్ రెడ్డి భోజా రెడ్డి అన్నారు. పంట నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుందని అన్నారు. ఇటీవలే జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కొన్ని వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించినట్టు ఆయన తెలిపారు. పొలాల్లో ఇసుక మేటలు వేసిన వాటిని అలాగే పనికి రాకుండా పోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ బిజెపి నాయకులు ఈ విషయంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గతంలో ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం నాడు పది రూపాయలు కూడా ఖర్చు పెట్టని బీఆర్ఎస్ నాయకులు నేడు తమ ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడాన్ని తప్పుబట్టారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని బ్రతిమిలాడి కొన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకొని అవి తను తెచ్చినట్టుగా చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇక ప్రజల సంక్షేమాన్ని అసలే పట్టించుకోని బీఆర్ఎస్




నాయకులు గత పది ఏళ్లలో ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. రేషన్ కార్డుల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసిన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. స్థానిక ఎన్నికల నాటికి బిజెపి బీఆర్ఎస్ నుంచి అనేకమంది కాంగ్రెస్ పార్టీలోకి రానున్నట్లు తెలిపారు. బిజెపి బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని వాటికి క్యాడర్ తప్ప ఇక ఓట్లు ఉండవన్నారు. ఇకనైనా అనవసర విమర్శలు మానుకొని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని సమర్థించాలని కోరారు. ఈ మీడియా కాంగ్రెస్ నాయకులు గిమ్మసంతోష్ , మునిగెల నర్సింగ్ ,రఫీఖ్,సాహెబ్ రావు,మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ లీగ్ పోటీలలో పథకాలు సాధించిన సిద్దిపేట చిన్నారులు




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 25, సిద్దిపేట ప్రతినిధి.** మహబూబాద్ జిల్లాలో గిరిజన భవన్ ఆగస్టు 24 ఆదివారం రోజున ఖేలో ఇండియా స్టేట్ వూషూ ఉమెన్స్ లీగ్ పోటీలలో పతాకాలు సాధించిన సిద్దిపేట జిల్లా వూషూ అసోసియేషన్ చెందిన చిన్నారులు సబ్ జూనియర్ విభాగంలో పి. భానుశ్రీ -1వ స్థానం గోల్డ్ మెడల్ ఎం. హేమంతి -1వ స్థానం గోల్డ్ మెడల్ కె. శ్రీవర్ధిని -2వ స్థానం సిల్వర్ మెడల్ ఎం. చెమంతి -2వ స్థానం సిల్వర్ మెడల్ పి. సాయి శ్రీవల్లి రెడ్డి -3వ స్థానం కాపర్ మెడల్ పి. గిథిక -3వ స్థానం కాపర్ మెడల్ జూనియర్ విభాగంలో జి. హరి తేజశ్విని -2వ స్థానం సిల్వర్ మెడల్ పి. రిత్విక -2వ స్థానం సిల్వర్ మెడల్ ఎం. ధాత్రి -:3వ స్థానం కాపర్ మెడల్ సినియర్ విభాగంలో ఆర్. ప్రవళిక -1వ స్థానం గోల్డ్ మెడల్ సిద్దిపేట జిల్లా వూషూ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెచ్యూర్ ఉషు అసోసియేషన్ అధ్యక్షులు ప్రేమ్ రాజ్, జనరల్ సెక్రెటరీ ఓమర్ అబ్దుల్ల, జాయింట్ సెక్రెటరీ సతీష్, ఖేలోఇండియా సాయి కోచ్ సాయి కృష్ణ గార్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది వూషూ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో జరిగే సౌత్ జోన్ మరియు సీఎం కప్ గేమ్స్ లో కూడా మంచి విజయాలు పొందాలని మరియు ఈ మెయిల్ సర్టిఫికెట్ ద్వారా స్పోర్ట్స్ కోటాలో గవర్నమెంట్ ఉద్యోగాలు పొందాలని మరియు విద్య నేర్పిన గురువుకి, కన్న తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని ప్రేమ్ రాజుగారు తెలిపారు

## మమతా హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం




**ఎల్బీనగర్ అక్షర రేఖ ప్రతినిధి** మమత స్త్రీల వైద్యశాల మొదటి బ్రాంచ్ ని కుంట్లూర్ రోడ్ లో ఘనంగా ప్రారంభించాను, అని జక్కి శివ తెలియజేశారు. డాక్టర్ మమత ఎంబీబీఎస్, ఎమ్మెస్, మాట్లాడుతూ, స్త్రీలకు సంబంధించినవి, ప్రసవించే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను, ఇన్ ఫెర్టిలిటీ,, సహజ ప్రసూతి, ల్యాబియా మజోరా, అగుమంటేషన్, పి ఆర్ పి ఫర్, ఫెమినైన్, రేజో నే టేషన్, లేపరోస్కోపీ, టి ఎల్ హెచ్,, ఎల్ ఏ వి హెచ్,, వి హెచ్, వి బి ఏ సి, వ్యాగినల్, టైటే నింగ్, లేజర్ సర్జికల్, మైహెూమె క్టమి, ఓపెన్ ల్యాబ్, వా గినల్, రేజు మెంటేషన్, తదితర సౌకర్యాలు, మా వైద్యశాలలో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు, ఈ పరిసర ప్రాంత ప్రజలు, ఉపయోగించుకోవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో, జక్కి అనసూయ స్వామి, నార్కట్పల్లి, పోచమ్మ జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఈరోజు నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్

**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 25, సిద్ధిపేట ప్రతినిధి.** నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్, గారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. కమిషనర్ మేడమ్ గారు అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించారు. సిహెచ్. కుశల్కర్,గారు 1995 ఎస్ఐగా పోలీస్ డిపార్ట్మెంట్లో అరంగేట్రం చేసినారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పనిచేశారు,2008 సంవత్సరంలో సీఐగా ప్రమోషన్ పొంది ఉమ్మడి నిజాంబాద్, మరియు హైదరాబాద్ సిటీలో పనిచేశారు. 2018 సంవత్సరంలో ఎసిపి గా ప్రమోషన్ పొంది సిసిఎస్ హైదరాబాద్ సిటీ, షాద్ నగర్, మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి గా పనిచేస్తూ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందారు. ఈరోజు సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ యాదమ్మ, గజ్వేల్ ఏసిపి నరసింహులు, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మొగిలి, శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు మరియు పోలీస్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల



మొక్కలు అందజేశారు.

## పెన్షన్ దారుల హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

హలో పెన్షన్ దారులారా ఛలో రాయికల్

**రాయికల్: ఆగస్టు25 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండల పరిధిలోని భూపతిపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ, కో ఇంచార్జ్ పోడేటి సునీల్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్ల దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండల కేంద్రంలోని శివాజీ రెడ్డి గార్డెన్లో దివ్యాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



వస్తున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం తెలిపారు. పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి బెక్కం వెంకటేష్, పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని చెప్పారు. దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమి అవుతామని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 25, సిద్దిపేట ప్రతినిధి.** శ్రీవాణీ స్కూల్ భారత్ నగర్ సిద్దిపేటలో సోమవారం రోజున వినాయక చవితి ముందస్తుగా విద్యార్థులు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సి.హెచ్ సత్యం మాట్లాడుతూ "పర్యావరణం పరిరక్షణ" అనే కాన్సెప్ట్ను విద్యార్థులకు పరిచయం చేశారు. కెమికల్ విగ్రహాలు వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందని, పర్యావరణానికి హాని జరుగుతుందని ఉపాధ్యాయులు వివరించారు. మట్టి వినాయకులు మాత్రమే ఉపయోగించాలని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 25, సిద్దిపేట ప్రతినిధి.** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....జిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని. టీజీ – ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా వెరిఫై చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. అలాగే అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల కు కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలి.

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్.




**ఆగస్టు 25 అక్షర రేఖ ఆదిలాబాద్ ప్రతినిధి.** ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఆశలకు కనీస వేతనం 18వేలు చెల్లించాలని ఆశాలపై అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ఆశాలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని కానీ ఆశాల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని టార్గెట్ల పేరుతో అధికారులు ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నరని అన్నారు. ప్రాణాంతకమైన టీబీ స్కూటం డబ్బాలను ఆశాలతో మోయిస్తున్నారని ఈ పనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న నాయకులు రేసు సురేందర్ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నైతం శోభ ఎం సుజాత కోశాధికారి సవిత నాయకులు కాంతా లక్ష్మీ గంగవ్వ లలితా పద్మ పుష్ప అనిత జంగుబాయి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఒత్తిడి నియంతణకు క్రీడలు అవసరం.



జిల్లా కలెక్టర్ నిర్మల్ కలెక్టరేట్లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖలో పెంచిన సర్వీస్ చార్జీలు తగ్గించాలి

రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం.




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత కి వినతి పత్రం..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖలో సర్వీస్ ఛార్జీలు టాక్సు పెంచడం దుర్మార్గ చర్యని సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు అన్నారు సర్వీస్ చార్జీలు పెంచడం వలన అనేకమంది ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ బిజెపి చేసిన చట్టాలను అమలుకురుస్తున్నది ఇలాంటి చట్టాలను అమలు చేయమని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇస్తామని ఇప్పుడు మటుకు ఇవ్వలేదని ఇవ్వకపోగా రవాణా రంగా కార్మికులకు గుదిబండ లాగా సర్వీస్ ఛార్జింగ్ పెంచడం ఏమాత్రం సబబు కాదని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ ,సిఐటియు జిల్లా నాయకులు ధరావత్ రాందాస్, నాయకులు బోట్ల సాగర్, వనం వీరభద్రం, రాములు, రెడ్డి, నరేష్, వేణు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా


బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార

ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు

**కుత్బుల్లాపూర్, అక్షరరేఖ, ఆగస్టు 25** ఎస్సీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. కూకట్పల్లిలోని ఎల్లమ్మబండలో గల దళిత కాలనీకి చెందిన కొందరు దళిత నాయకులు వారి సమస్యలపై దాసి నాగరాజును సంప్రదించగా ఆయన స్పందించి ఆదివారం వారి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని దాసి నాగరాజు తెలిపారు. అనంతరం దళిత నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం విన్నవించగా దానికి ప్రతిస్పందించి కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సంస్థ ద్వారా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ దాస్ నాగరాజు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల అభ్యున్నతి కోసం చేవెళ్ల డిక్లరేషన్ను ప్రకటించారని, కానీ అది కాగితాలకే పరిమితమైందని, ఎస్సీల అభ్యున్నతి కోసం వారు ఆలోచించడం మానేశారని తీవ్రంగా విమర్శించారు. ఎస్సీలకు ఎలాంటి ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని, వారి అభ్యున్నతికి భారతీయ జనతా పార్టీ తరుపున నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం దళిత నాయకులు డాక్టర్ దాసి నాగరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకట్, ప్రకాష్, కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఏర్పడిన ఎరువుల కొరత తీర్చాలని విఘ్నేశ్వరుడి పతిమకు వినతి పత్రం సమర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25(అక్షర రేఖా న్యూస్):**హవెలిఘనపూర్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి విఘ్నేశ్వరుడి ప్రతిమకు రాష్ట్రంలో ఎరువుల కొరత తీరాలని కోరుకుంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత తీర్చడంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు విఫ్లవం అయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు నాయకులకు బుద్ధి రావాలని విఘ్నేశ్వరుడికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైతంగం యూరియా కొరతతో కన్నీళ్లు పెడుతుందని అన్నారు. సొసైటీల వద్ద ఆగ్రోస్ కేంద్రాల వద్ద లైన్లో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నడూ యూరియా కొరత రాలేదు. రైతులకు రైతుబంధు రైతు బీమా ఇచ్చి రైతులను ఆదుకొని పంట పండించిన తరువాత పంటను కొని రైతు ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత కేసీఆర్ ది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులు నాట్లు వేసిన నుండి ఇప్పటివరకు యూరియా కోసం రోడ్డెక్కిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొందని పేర్కొన్నారు. లైన్లో చెప్పులు పెట్టుకుని భార్యాభర్తలు నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కెసిఆర్ పాలనలో ఎన్నడు రోడ్డెక్కని రైతులు. కాంగ్రెస్ పాలనలో రైతులకు బోనస్ ఇస్తామని మోసం చేసి ఆరు గ్యారెంటీలు 420 హామీలు అన్నారు కానీ గణేష్ ఏ ఒక్కటి%ట% నెరవేర్చలేరు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలకు బుద్ధి వచ్చే విధంగా రైతులకు యూరియా కొరత తీర్చాలని విగ్నేశ్వరుడికి భక్తితో కోరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, నాయకులు అంజాగౌడ్, కిష్టయ్య, మేకల సాయిలు, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, జీవన్ రావు, గంగ.నరేందర్, రంజా, శ్రీనివాస్, సత్యం గౌడ్, లక్ష్మీనారాయణ, లింగారెడ్డి, కిషోర్, మోహన్ నాయక్, హనుమంత్ రెడ్డి, స్వామి నాయక్, రంజిత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఎలుక పడిన నీళ్లు తాగడంతో విద్యార్థులు అస్వస్థత..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా శివంపేట్ మండల్ రత్నాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఎలుక పడిన నీళ్లు తాగడంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో నర్సాపూర్ ప్రభుత్వం ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు హాస్పిటల్ సందర్శించి విద్యార్థుల యొక్క ఆరోగ్యంపై పూర్తి వివరణ తీసుకోవడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు అదేవిధంగా హాస్పటల్ సూపర్ ఇండిట్ గారితో మరియు డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా హాస్పటల్లో ఉన్నటువంటి సమస్యలను కూడా సూపర్డెంట్ గారికి ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ గారు రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్ గారు,జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి గారు, శివంపేట మండల్ బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి గారు, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య గారు పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘసాని రాజు గారు రామ్ రెడ్డి గారు జిల్లా కార్యదర్శి గారు,పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బబ్బురి కృష్ణ గారు, బూత్ అధ్యక్షులు ఈశ్వర్ గారు,బిజెపి నాయకులు నర్సారెడ్డి గారు, అశోక్ గారు బిక్షపతి గారు, రాంసింగ్ నాయక్ గారు సుధాకర్ గారు రత్నాకర్ గారు, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

## ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స




ప్రాణాలు కాబడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** ఖమ్మం ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ దయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి , వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ , యాంటీబయాటిక్స్ , హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్సీ) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి . అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత , అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు . 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు . అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు . యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు .

## పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

:జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25(అక్షర రేఖా న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మరియు ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంలో మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్ పలు సూచనలు చేశారు. ఈ పండుగలు శాంతియుతంగా, మత సామరస్యంతో జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మత పెద్దలు, కమ్యూనిటీ లీడర్లతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, పరస్పర గౌరవ భావనతో పండగలను జరుపుకోవాలని సూచించామని ఎస్పీ గారు వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లేదా రసాయనాలతో తయారైన విగ్రహాలను ఉపయోగించరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచిన వారు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఇందుకోసం లింక్ ద్వారా ఆన్లైన్లో సమాచారం అందించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండప నిర్మాణం రోడ్లపై, కాలిబాటలపై చేయరాదని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని మండప నిర్వాహకులకు సూచించారు. ప్రతి మండపంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లౌడ్ స్పీకర్లు, డిజేలకు అనుమతి లేదని ఎస్పీ గారు తెలిపారు. మైకులు, స్పీకర్లు తక్కువ శబ్దంతో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాల వద్ద లౌడ్ స్పీకర్లు వాడరాదని స్పష్టం చేశారు.నిమజ్జనం రోజున చెరువుల వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండపాల వద్ద వాలంటీర్లు రాత్రిపూట ఉండేలా చూడాలని సూచించారు. టపాకాయలు కాల్చొద్దని, భద్రతా దృష్ట్యా అగ్ని నిరోధక ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని మండప నిర్వాహకులను ఆదేశించారు. పాతనేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలు సృష్టించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. అదేవిధంగా, యువత సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మరాదని, ఫార్వార్డ్ మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి మండప నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పండగలను జరపాలని, అనుమతి లేకుండా లక్కీ లాటరీలు, బలవంతపు చందాలు వసూలు చేయరాదని ఆయన చెప్పారు. మండపల వద్ద మత్తు పదార్థాలు సేవించడం, జూదం, అసాంఘిక కార్యక్రమాలు నిషేధమని హెచ్చరించారు.మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఎస్పీ గారు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్ల లో వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన గౌరవ భువనగిరి పార్లమెంట్ సభ్యులు

శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు యాచారం




**అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25.8. 2025.** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం మండలంలో నీ మరియు దండు గ్రామాల్లో.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల లో ఆధునిక వాటర్ ఫిల్టర్ ప్లాంటును ఏర్పాటు చేసి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని. ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొచ్చిన గౌరవ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు. ఈరోజు గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి కలిసి వాటర్ ప్లాంట్ లన్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఇది ఇందిరమ్మ రాజ్యం పేదల సాధన కోసం పనిచేసే ప్రజా పాలన లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడు అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రాష్ట్ర జిల్లా. బ్లాక్. మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా.నాయకులు మండల నాయకులు.మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## బిఎస్పీ పార్టీలో చేరిన బిఆరెస్ నాయకుడు సంతోష్ కురుమ

నిజామాబాద్, ఆగస్ట్ 25:



అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎస్పీ పార్టీ జిల్లా కార్యాలయంలో బోధన్ నియోజకవర్గానికి చెందిన యువనేత సిరివెసు సంతోష్ కురుమను బిఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ నిషాని రాంచంద్రం,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, రాష్ట్ర ఈసీ మెంబెర్ నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు సింగడే పాండు గార్ల ఆధ్వర్యంలో బిఎస్పీ ఖండువ వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంతోష్ కురుమ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యమని విశ్వశిస్తూ పార్టీలో చేరడం జరిగిందని, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీల రాజ్యం రావడమే ధ్యేయంగా మన్యవార్ కాన్షిరాం గారి అడుగుజాడల్లో బిఎస్పీ పార్టీ అధ్యక్షురాలు బెహన్ జీ మాయావతి గారి ఆదేశాలతో గ్రామగ్రామాన పార్టీ విస్తరణకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, బిఎస్పీ నాయకులు రెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ స్టేడియంకి అధికారికంగా మేజర్ ధ్యాన్ చంద్ పేరు పెట్టాలి

బీజేవైఎం



మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25 మెదక్ జిల్లా బీజేవైఎం కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి, డి. వై. యస్.యం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బీజేవైఎం మెదక్ అసెంబ్లీ కన్వీనర్ కంచం సాయికుమార్ గారు మాట్లాడుతూ మెదక్ స్టేడియం కు అధికారికంగా మేజర్ ధ్యాన్ చంద్ అని నామకరణం చేయాలి మెదక్ స్టేడియం 1988 లో స్వర్గీయ శ్రీ కరణం రామచంద్ర రావు, అప్పటి ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామ రావు గారు సంక్షన్ చేశారు, 1996 లో శ్రీ కరణం రామచంద్ర రావు, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు శంకుస్థాపన చేసినారు, 2000 నవంబర్ 20 న మెదక్ స్టేడియం ప్రారంభం చేశారు, మెదక్ స్టేడియం కు రాష్ట్ర ప్రభుత్వ క్రిడల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇక్కడ అట్లేటిక్స్ అకాడమీ ఏర్పాటు చేశారు, 2003 లో అప్పటి ఎమ్మెల్యే కరణం ఉమాదేవి గారు మెదక్ స్టేడియంకు మరో క్రీడా అకాడమీ ఏర్పాటు చేయించడం జరిగింది, మెదక్ స్టేడియం నుండి బాక్సింగ్ అకాడమీ మరియు అట్లేటిక్స్ అకాడమీ మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తి తో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రిడల్లో విజేతలు గా నిలిచారు బహుమత్తులు సాధించారు, 2017లో మెదక్ స్టేడియం కు కేంద్ర ప్రభుత్వ జాతీయ యువ కేంద్రాల సంఘటన ప్రతినిధి శ్రీ పెరలా శేఖర్ జి సందర్శించి స్టేడియం అంతర్జాతీయ క్రీడలకు అనుగుణంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సహకారం తో ఖేలో ఇండియా ఫండ్స్ 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి అందించారు, మెదక్ స్టేడియంలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడలు కూడ నిర్వహించడం జరిగింది, ఒలింపిక్స్ లో మేజర్ ధ్యాన్ చంద్ 1928, 1932, 1936 లో భారత ఖ్యాతిని ప్రపంచం కు పరిచయం చేసి వరుస బంగారు పథకాలు సాధించాడు, కేంద్ర ప్రభుత్వం కూడ ప్రతిభ గల జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ప్రధానం చేస్తుంది, ఇదే స్ఫూర్తి తో మెదక్ స్టేడియంలో ఆడే ప్రతి క్రీడాకారులు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తి, ప్రేరణ గా క్రిడల్లో రాణిచాలి ఆ స్పిరిట్ కలిగిన క్రీడాకారులు తయారు కావాలి ఆకాంక్ష తో మెదక్ స్టేడియంకు అధికారికంగా మేజర్ ధ్యాన్ చంద్ అని నామకరణం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ ,మండల్ అధ్యక్షులు రాజు, మధు, వేణు, సంతోష్ సాయి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు కల్పన వేగం పెంచాలి

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం..





**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25(అక్షర రేఖా న్యూస్):** సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (96) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ..ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. కారుణ్య నియామకాల విషయంలో అవసరమైన చెక్లిస్ట్ తయారు చేసుకుని రూల్స్ పాటిస్తూ కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు అన్ని సంక్షేమ పాఠశాలలు వసతిగృహాలు రెసిడెన్షియల్ అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు రుచి సూచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారం అందించాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రక్రియ పురోగతి సాధించాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 41 నూతన అంగన్వాడి భవన సముదాయాల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించేలా చూడాలన్నారు. మిషన్ వాత్సల్య కింద నిర్మాణం చేపట్టిన బాలల సదనం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉన్న నిధులను సద్వినియోగపరుస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి సంక్షేమలో అధికారులు భాగస్వాములై పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ సర్వేనెం. 233/15లో అక్రమ నిర్మాణాలు తొలగించాలి

అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న ఎమ్మార్వో, కమిషనర్..?

జిల్లా అడిషనల్ కలెక్టర్కు సీపీఐ నాయకుల ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్, అక్షరరేఖ, ఆగస్టు 25:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 3 బ్లాక్ నెంబర్ 21, 22 వెనకవైపు వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15లో కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన రెండు విల్లాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ సోమవార సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేయందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21, 22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పత్రాలతో పర్మిషన్ తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారని, నిజాంపేట్లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాచుపల్లి ఎమ్మార్వోక, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్లకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తీరా కబ్జాదారులకు పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులతో పాటు శ్రీనివాస్ ఆరోపించారు. ఇప్పటికైనా బ్లాక్ నెంబర్ 21, 22 వెనకవైపు ప్రభుత్వ భూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి యాదయ్య, పీ. దస్తగిరి, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ను వెంటనే చదును చేయాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి: జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25.** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని (గ్రౌండ్) వెంటనే చదును చేసి విద్యార్థుల వినియోగంలోకి తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలోనే ఉస్మానియా యూనివర్సిటీని తలపించే స్థాయిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని గత ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కేటాయించడం వల్ల డిగ్రీ కళాశాలకు క్రీడా మైదానం లేకుండా కుట్ర జరిగిందని ఆరోపించారు. డిగ్రీ కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు పోలీస్, ఆర్మీ వంటి ఉద్యోగాల్లో రాణించారని, అయితే మైదానం లేకపోవడం వల్ల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మరియు సంబంధిత విద్యాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే మైదానాన్ని చదును చేసి విద్యార్థుల వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గోడిసెల ప్రణీత్, జస్వంత్, అభిషేక్, సజన్, సాయి చరణ్, రేహాన్, రామ్ చరణ్, రతిక్, భరత్, ఆర్య, అజయ్, అవినాష్, నిరీక్షిత, చైత్ర, సింధుజ, వైశాలి, చైతన్య, సిరివెన్నెల, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి మెంబర్ మొహమ్మద్ జావిద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి మెంబర్ మొహమ్మద్ జావిద్ జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కేక్ కటింగ్ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ జిల్లా నాయకులు నగర నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా అబ్బాస్ ఖమ్మం నగర కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జావిద్ భాయ్ గత 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో సేవలందించారని పార్టీ అధికారంలో లేనప్పుడు ఎంతగానో కష్టపడి కార్యకర్తలకు అండగా ఉంటూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో పెద్ద ఎత్తున కృషి చేశాడని అయినా ఇప్పటికీ ఆయనకు పదవులు రాకుండా కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో కష్టపడి పని చేస్తున్నారని ఈ సందర్భంగా వాళ్ళు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్అబ్బాస్ బేగ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గౌస్, ఖమ్మం జిల్లా ఆర్టీవో ఆఫీస్ మెంబర్ వెంకన్న, జిల్లా మైనార్టీ కార్యదర్శి ముక్రం ఖాన్, వసీం, డివిజన్ అధ్యక్షులు, రాజి,మొహమ్మద్, గంగిశెట్టి శీను, నుకారపు వెంకటేశ్వర్లు, పాషా, కందుల శీను , సాదే శంకర్,సీనియర్ నాయకులు మెహరాజ్, దారబాబు, విప్లవ కుమార్, జానీ, జానీ పాషా, బడే మియా, సోషల్ సాయికుమార్ తదితల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు

# వామపక్ష యుగస్వరం సురవరం

హవేలీ శాఖ ఆధ్వర్యంలో

సురవరంకు నివాళి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** ఖమ్మం తన జీవిత కాలం ప్రజా సమస్యల పరిష్కారానికి, వామపక్ష ఉద్యమ ఐక్యతకు కృషి చేసిన సురవరం - సుధాకర్రెడ్డి వామపక్ష యుగ స్వరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ తెలిపారు. పార్లమెంటు సభ్యునిగా, సిపిఐ -అఖిల భారత కార్యదర్శిగా విశిష్ట సేవలను ఆధ్వర్యంలో సోమవారం సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ నిర్వహించారు. సభకు ముందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నానబాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో గాంధీ మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పుడే తిరుగుబాటు స్వరం వినిపించారని ఆయన జీవిత కాలం తిరుగుబాటు పంథానే అవలంభించారన్నారు. సిద్ధాంత అవగాహన, విశదీకరణ, పోరాట మార్గాల రూపకల్పన తదితర విషయాలలో సురవరంకు మరొకరు సాటి లేరన్నారు. ప్రజా సమస్యలపై - తక్షణం స్పందిస్తూ పరిష్కార మార్గాలను అన్వేషించే వారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడ వరకు పని చేసిన సురవరం ధన్యజీవి అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జాకీర్, ఆముదాల వెంకన్న, పి. వెంకటేశ్వరరావు, పారా శ్రీనివాసరావు, ఎస్. ఉపేందర్, -ఎల్. వెంకట్, చార్లెస్, బొర్రా వీరబాబు, అక్రం తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గం

హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ల్లో హైకోర్టు అడ్వకేట్ తాట్కోల్ లివెంకట్రాంరెడ్డి గారి లా ఫామ్ ఆఫీస్ ఓపెనింగ్ .



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి** కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ లిశ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి గారు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ గారు, నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు నందు పటేల్ గారు, రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ గారు, మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి గారు, మాజీ సర్పంచ్ తిమ్మాపూర్ కమ్మ సత్యనారాయణ గారు, మరియు యువ నాయకుడు సుజిత్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పెట్ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న షేక్ పెట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి గారు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది

## లిడాక్టర్ ఎంఏ హకీమ్ జల్లపల్లి ఫారం గణేష్ మండలాలకు పదివేల విరాళం .



అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి శ్రీ డాక్టర్ గారు తన స్వా గ్రామమైన జల్లపల్లి ఫారం యందు శ్రీ సంత్ రామారావు మహారాజ్ గణేష్ మండలి 3000 శ్రీరామ్ గణేష్ మండలి కు మూడు వేలు శ్రీ శివాజీ గణేష్ మండలి వారికి రూపాయలు నాలుగు వేలు మొత్తం పదివేలు విరాళం ఇవ్వడం అయినది వీరితోపాటు మాజీ సర్పంచ్ షేరు గణేష్ మండలి అధ్యక్షులు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారుద

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..

39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి..

అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ..22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలని ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25(అక్షర రేఖా న్యూస్):** కలెక్టర్ తూప్రాన్ పర్యటనలో అల్లాపూర్ గ్రామంలో గణపతి మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు ఉపయోగించరాదని .రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరం. నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయన్నారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మట్టి ప్రతిమ లను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం... ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి బాలకృష్ణ వారి బృందం తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 25(అక్షర రేఖా న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టర్ తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించారు ముందుగా రత్నాపూర్ గ్రామంలో హల్దీ వాగు వంతెన నిర్మాణ పనులు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జాప్యానికి కల కారణాలు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుంటూ సత్వరమే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత తో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ, వేడివేడి ఆహార పదార్థాల్ని తీసుకోవాలని సూచించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు దరిచేరకుండా దోమల లార్వాలను నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైల్ లో ఫోన్ దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపిన ఖమ్మం రైల్వే సర్కిల్ లైన్ ఇన్స్పెక్టర్ అంజలి




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** విజయవాడ వైపు వెళ్తున్న సింహపురి ఎక్స్ప్రెస్ నందు ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికురాలు ప్రియాంక ఆర్/ఓ హైదాబాద్ మణికొండ, వారి వద్ద నండి ఐ -ఫోన్ దొంగలించబడినది. అని రైల్వే పోలిస్టేషన్ -డోర్నకల్ నందు కేసు నమోదు అయినది.ఆ కేసులో ఆ అమ్మాయి ఇద్దరు వ్యక్తులను అనుమానించినది. అందులో ఒక వ్యక్తి రాచకొండ పోలీస్ కానిస్టేబుల్ అని మరియు తన బావమరిది మేకల నాగసాయి లను అనుమానించింది. వెంటనే ఖమ్మం రైల్వే సర్కిల్ లైన్ ఇన్స్పెక్టర్ ఎన్.అంజలి ఆధ్వర్యములో డోర్నకల్ సబ్ ఇన్స్పెక్టర్ జే.సురేష్ ఇద్దరు వ్యక్తులను అదుపులో కి తీసుకుని విచారించగ వారు నేరం చేసినట్లు ఒప్పుకున్నారని వారు తెలిపారు. వారిని రిమాండ్ కి పంపినట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలియజేసారు. ఈ సందర్బంగా ఖమ్మం రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.అంజలి మాట్లాడుతూ ఆ నేరస్థులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నట్లు విచారణ లో చెప్పారని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాశెట్టి తిరుపతి



**అక్షర రేఖ రామగిరి/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని రాజపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మాటేటి రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ. 3,000/- ఆర్థిక సాయం అందజేసిన రాజపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశెట్టి తిరుపతి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సెల్ అధ్యక్షులు కన్నూరి వెంకటి, తోకల రాకేష్, బండి పవన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపిఫ్ పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీ-1 లో సమీక్షా సమావేశం

జీరో పెండెన్సీ లక్ష్యంతో త్వరితగతిన పరిష్కారం.
సీఎంపిఫ్ అదనపు కమిషనర్ గోవర్ధన్

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25.** రామగుండం ఆర్జీ-1 జిఎం కార్యాలయం సమావేశ హాల్‌లో ఈ రోజు సీఎంపిఫ్ మరియు పెన్షన్ సెటిల్‌మెంట్ కు సంబంధించిన సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంపిఫ్ అదనపు కమిషనర్, గోదావరిఖని శ్రీ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎన్సీడబ్లుఏ ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్క్‌మెన్ సీఎంపిఫ్, పెన్షన్ చెల్లింపులు, రివైజ్డ్ పెన్షన్ క్లెయిమ్స్, కాంట్రాక్ట్ డ్రైవర్లకు సీఎంపిఫ్ నంబర్లు జారీ సమస్య, సి -సిఏఆర్‌ఈఎస్ పోర్టల్‌లో డేటా అప్‌లోడ్ లోపాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సీఎంపిఫ్ అదనపు కమిషనర్ మాట్లాడుతూ "ఉద్యోగులు ఎదుర్కొంటున్న సీఎంపిఫ్, పెన్షన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. జీరో పెండెన్సీ సాధన మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, డిప్యూటి సూపర్డేంట్ వూట్ల దేవా చారి మరియు క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 7న జరిగే ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపు



**అక్షర రేఖ రామగిరి/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా సెప్టెంబర్ 7న జరగనున్న ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ.ఎఫ్.టీ.యు ఆధ్వర్యంలో ఆర్జీ-3 డివిజన్‌లోని ఓసీపీ-2 కాంట్రాక్టు కార్మికుల సెక్షన్ల వద్ద ఈ రోజు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినా, ప్రభుత్వాలు అమలు చేయకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు పెరుగుతున్న ధరల భారాన్ని భరించలేని స్థితికి చేరుకున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని డిపార్టుమెంట్ల కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి లాభాల్లో 15% వాటా ఇవ్వాలని కోరారు. సీ.ఎం.పి.ఎఫ్ లెక్కలను ఆన్‌లైన్ చేయడంలో సింగరేణి యాజమాన్యం విఫలమైందని, వెంటనే కార్మికుల వివరాలను ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే భారీ స్థాయిలో ఆందోళనకు సిద్ధం కావాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే సెప్టెంబర్ 7 రాష్ట్ర సదస్సులో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం. ఓదెలు, కె. సది, పి. శ్రీనివాస్, కె. సంపత్, ఎన్. సంపత్, కె. అజయ్, ఎడ్ల సంపత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్కూర్ గ్రామంలోని మహేంద్ర వాడ,ముదిరాజ్ గల్లి లో మంచినీటి తిప్పలు



**అక్షర రేఖ న్యూస్ (ఆగస్టు 25 నిజామాబాద్ ప్రతినిధి )** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో మహేంద్రవాడ ముదిరాజ్ గల్లీలో మిషన్ భగీరథ నీళ్లు రెండు మూడు రోజులకు ఒకసారి మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి నీళ్లు సరఫరా చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది.ట్యాంకు నుండి సరఫరా చేస్తున్న నీళ్లు అరకురగా వస్తున్నాయి. మాకు సరిపోవడం లేదని కాలనీలో నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీల్లు రాక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు నీటి ఇబ్బందులు ఉన్నాయని అధికారులు కు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు చర్యలు చేపట్టి మా యొక్క మహేంద్రవాడ ముదిరాజ్ కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలకు మంచినీళ్లు అందించాలని కోరుతున్నారు.

## శివాజీ నగర్ బట్టల షాపులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు

ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వస్త్ర ముఠా వ్యాపారులు







**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖని పట్టణంలో వస్త్ర ముఠా వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దాదాపు 40 ఏళ్లుగా శివాజీ నగర్ ప్రాంతంలో బట్టల వ్యాపారం కొనసాగిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ప్రారంభమైన ఈ వ్యాపారాలు, వినియోగదారులతో విశ్వాసబంధం ఏర్పరుచుకొని, సులభ ధరలతో బట్టలను అందించడం ద్వారా ప్రజాదరణ పొందాయి. గతంలో రోడ్డు వెడల్పులో భాగంగా పాత మార్కెట్ ప్రాంతం నుండి షాపులను తరలించాల్సి వచ్చినా, వ్యాపారులు ధైర్యంగా తమ వ్యాపారాలను కొనసాగించారు. ఇప్పుడు మరోసారి వారి నిర్వహణలో ఉన్న షాపుల ఏరియాలో కొత్త వాణిజ్య సముదాయాల నిర్మాణం జరగడంతో, షాపులు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంలో వస్త్ర వ్యాపారులు ఎమ్మెల్యే ఏం.స్ రాజ్ ఠాకూర్ ని కలవగా, ఆయన సహకారంతో ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాలను ఏర్పాటు చేసుకునే అనుమతి లభించింది. వ్యాపారులు కొంతమేరకు మరమ్మత్తులు చేసి, దాదాపు 26 షాపులను ఏర్పాటు చేసుకున్నారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ వచ్చి, ప్రతి దుకాణాన్ని ప్రారంభించి బోనీ చేయడం వ్యాపారులకు ఉత్సాహాన్ని నింపింది. దాంతో ప్రతి షాపులో ఎమ్మెల్యే దంపతుల ఫోటోలను ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇక షాపింగ్ కాంప్లెక్స్ ముందు ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంతో, దుకాణాలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. వ్యాపారులు లైటింగ్ ఏర్పాటు చేయడంతో రాత్రివేళల్లో షాపింగ్ కాంప్లెక్స్ వెలుగులతో మెరుస్తూ సందడి వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఈ సందర్భంగా వస్త్ర ముఠా వ్యాపారులు మాట్లాడుతూ మేము శివాజీ నగర్ నుండి మా షాపులను మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసుకున్నాం. మా పాత వినియోగదారులు, కొత్త వినియోగదారులు అందరూ మాకు సహకరించి ఈ షాపింగ్ కాంప్లెక్స్ కు వచ్చి బట్టలు కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరుతున్నాం అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 25** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సింగర్ రుచిత నూతన వస్త్రాలంకరణకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ ఇటీవల టీపీటీఎఫ్ జనరల్ సెక్రటరీ సహిత్ కుమార్ కూతురు, గాయని రుచిత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారిలో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఛైర్మన్ నాగండ్ల రవి కుమార్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు అందే సదానందం, తెలంగాణ జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేష్, జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. మూర్తి, రామగుండం అధ్యక్షులు అంబాలా సమ్మయ్య, కాలనీ కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ అరిసె శ్రీనివాస్, ప్రకాష్ వరుణ్ తదితరులు పాల్గొని రుచితకు ఆశీర్వచనాలు అందించారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి. ఏసీపీ మడత రమేష్

గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి
డీజేలు పూర్తిగా నిషేధం రాత్రి 10 తర్వాత మైక్ వాడరాదు
సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరి
రోడ్లు బ్లాక్ చేయొద్దు ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు
నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు ఏసీపీ హెచ్చరిక





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 25. గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గణేష్ మండప నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాన్ని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మండప నిర్వాహకులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసుల సూచనలను ప్రతి నిర్వాహకుడు కచ్చితంగా పాటించాలి అని తెలిపారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా ఆన్‌లైన్ అనుమతి పొందాలి. పోలీస్, విద్యుత్ శాఖల నుండి అనుమతి తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్లు నిపుణులచేత మాత్రమే చేయించుకోవాలి. రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడదుబీ ప్రజలకు అసౌకర్యం కలిగించరాదు. డిజేలకు అసలు అనుమతి లేదు. రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడకూడదు. సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉండాలి. మండపాల దగ్గర సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి, భక్తుల రాకపోకలకు తగిన సౌకర్యాలు కల్పించాలి. ఇతర మతాలను, వ్యక్తులను కించపరిచే ప్రసంగాలు, పాటలు పూర్తిగా నిషేధం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ప్రతి మండపంలో రెండు డ్రమ్ములు నీరు, ఐదు బస్తాల ఇసుక తప్పనిసరిగా ఉంచాలి. రాత్రి సమయంలో మండపాలను సురక్షితంగా క్లోజ్ చేయాలి, దీపాల వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.వాహనాల పార్కింగ్‌కి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలి. మండపాల వద్ద పరిశుభ్రత పాటించాలి. కమిటీ సభ్యుల వివరాలతో పాయింట్ బుక్ తప్పనిసరిగా ఉంచాలి. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు వెంటనే పోలీసులకు తెలియజేయాలి. మండపాల వద్ద పర్యవేక్షణ కోసం ఎల్లప్పుడూ కమిటీ సభ్యులు ఇద్దరు ఉండాలి. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా భక్తి భావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలి. నిబంధనలు పాటించకపోతే కేసుల్లో ఇరుక్కోక తప్పదని ఏసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష,తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు గడప పూజా

పూజలో మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్





**తరిగోప్పుల (అక్షర రేఖ) ఆగస్టు:25** జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు సొంటెక సులోచన కి మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇల్లుకి, గడప పూజా (కడుప పెట్టు) కార్యక్రమంలో పాల్గొన్న తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య, తరిగొప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జుల అరుణ్ రెడ్డి,తరిగొప్పుల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రవెల్లి పోచయ్య, తరిగొప్పుల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి యాదగిరి,సొంటెక కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామెరలుకా, భూమయ్య , కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా లబ్ధిదారులు సొంటెక సులోచన మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గత పది సంవత్సరాలలో తరిగొప్పుల మండలంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలంలో తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉందని తనకు ఇల్లు మంజూరు చేసినటువంటి మండల కమిటీకి, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు చూసి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపిస్తారని,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, గత పది సంవత్సరాలలో ఏనాడు లేనట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరైనటువంటి రేషన్ కార్డులే గాని రేషన్ షాపులో ఇస్తున్నటువంటి సన్న బియ్యం కానీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా సన్న వడ్లకు బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ఇంకా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన ప్రకారంగా అన్ని పథకాలను అమలు చేస్తుందని ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై పెరిగిన నమ్మకాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బంబోలెత్తుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, చెప్పిందే చేస్తుందని చేసేదే చెబుతుందని, ప్రతిపక్ష నాయకులు గమనించాలని ఇక నుండి మీ ఆటలు సాగబోవని ప్రజలు మిమ్మల్ని నమ్మే రోజులు లేవని రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేయడం జరిగినది.

# ఆక్స్‌ఫర్డ్‌లా ఓయూ!

-మొదటిపేజీ తరువాయి

వ్యయంతో నిర్మించే డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూంలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో వీసీ ప్రొఫెసర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో 'తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక' అనే అంశంపై ప్రసంగించారు. ఓయూ విశిష్టతను, ఉద్యమాల చరిత్రను వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాంత్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితర విద్యార్థులను స్మరించుకున్నారు.

**ఓయూ అంటేనే తెలంగాణ**

'ఓయూ అంటేనే తెలంగాణ. రెండింటి మధ్య విడదీయలేని సంబంధం ఉంది. 1935లో వందేమాతరం, 1938లో సాయుధ రైతాంగ పోరాటం, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో ఓయూ విద్యార్థుల పాత్ర కీలకం. మలి దశ తెలంగాణ ఉద్యమం విద్యార్థుల ఆత్మ బలిదానాలతోనే విజయం సాధించింది. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, కేంద్ర మాజీ హోంమంత్రి శివరాజ్ పాటిల్, మర్రి చెన్నారెడ్డి, జార్జిరెడ్డి, జైపాల్‌రెడ్డి, గద్దర్ తదితరులను అందించిన ఘనత ఓయూది. చదువుతో పాటు తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు విద్యార్థులు ఎదిరించి పోరాడారు. యువతే దేశ సంపద. 21 ఏళ్లకు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అవుతున్నారు. యువకులు రాజకీయాల్లోకి ప్రవేశించి ఎమ్మెల్యేలు కావాలి..' అని సీఎం ఆకాంక్షించారు.

**నేనూ మీలో ఒకడినే..**

ఓయూలో 60 ఏళ్లకు పైబడిన పాత భవనాలు ఉన్నాయని, కొత్త భవనాల నిర్మాణం, 2,500 మందికి సరిపడ కన్వెన్షన్ హాల్, ఇతర అవసరాలకు నిధులు మంజురు చేయాలని వీసీ కుమార్ చేసిన విజ్ఞప్తిపై స్పందిస్తూ..ఇంజినీర్ల కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశించారు. 'ప్రజలకు పంచేందుకు భూములు లేవు.. ఇచ్చేందుకు డబ్బులు లేవు. నాణ్యమైన విద్యను మాత్రమే ఇవ్వగలం. ఈ సంవత్సరం విద్యకు రూ.40 వేల కోట్లు వెచ్చించనున్నాం. విద్యార్థులు బాగా చదువుకోవాలి.

ఓయూలోనే చదివిన దయాకర్ ఎమ్మెల్సీ అయ్యాడు, బాలలక్ష్మీ, చారకొండ వెంకటేష్ ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు. నేనూ మీలో ఒకడినే. తెలంగాణలోనే పుట్టా..ఇక్కడే పెరిగా. ఇక్కడే చదువుకున్నా. జెడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ అయ్యా. మీరు చేస్తేనే సీఎం కూడా అయ్యా.




మంత్రులు, ఎమ్మెల్యేలు మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. అపోహలకు, అబద్ధాల సంఘాలకు నమ్మి మోసపోకండి. డిసెంబర్‌లో ఒక పోలీసు కూడా లేకుండా ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభను ఏర్పాటు చేయండి. నా రాకను అడ్డుకునేవారు అడిగే అన్ని ప్రశ్నలకు జవాబు చెబుతా..' అని రేవంత్ పేర్కొన్నారు.

**కేసీఆర్, కేటీఆర్‌లకు అభివృద్ధి కన్పించడం లేదు..**

'పొలిటికల్ జేఏసీ చైర్మన్‌గా తెలంగాణ కోసం పోరాడిన ప్రొ.కోదండరాం ఎమ్మెల్సీ పదవిని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లి రద్దు చేయించి పైశాచిక ఆనందం పొందారు. ఆయన్ను 15 రోజుల్లో తిరిగి ఎమ్మెల్సీని చేస్తాం. హెచ్‌సీయూ భూముల్లో ఏఐ టెక్నాలజీతో ఏనుగులు, సింహాలు పెట్టారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేవు.. మానవ మృగాలే ఉన్నాయి.

తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినా కేసీఆర్, కేటీఆర్‌కు కనిపించడం లేదు. నాపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ అంతానికి ఈగల్ ఫోర్సును, అక్రమ కట్టడాల నిర్మూలనకు హైడ్రాను ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఓయూ భూములను ప్లాట్లు చేసి అమ్ముకుంటారు..' అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు.

**సీఎం రీసెర్చ్ ఫెలోషిప్‌లు ప్రారంభం**

ఓయూలో 2025%-%26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టిన సీఎం రీసెర్చ్ ఫెలోషిప్‌ను, విదేశాలలో పరిశోధనలకు వెళ్లే పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫెలోషిప్‌ను సీఎం ప్రారంభించారు. విద్యార్థుల పరిశోధనలకు.. సింగరేణి కాలరీస్, ఓయూ, ప్రభుత్వం, హెచ్ఎండీఏ ఆర్థిక సహకారంతో ఈ ఫెలోషిప్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. నెలకు రూ.5 వేల చొప్పున చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కాలేజీ విద్య కమిషనర్ శ్రీదేవసేన, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, తదితర నేతలతో పాటు పలువురు ఓయూ అధికారులు పాల్గొన్నారు.

# యూరియా పాపం కేంద్రానిదే

హైదరాబాద్

రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విపక్షాలు చెప్పే మాయమాటలు, దుష్ప్రచారాన్ని నమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఈ మేరకు రైతులకు బహిరంగ లేఖ రాశారు. కేంద్రం కేటాయింపులు, సరఫరా, స్వదేశీ యూరియా, దిగుమతి చేసుకున్న యూరియా, ప్రస్తుత పరిస్థితులను ఆ లేఖలో వివరించారు. "దేశానికి దిగుమతి అయిన యూరియాలో.. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేంద్రం 3.94 లక్షల మెట్రిక్ టన్నుల మేర మన రాష్ట్రానికి కేటాయించింది. అందులో 2.10 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలతో ఎర్రసముద్రంలో నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. దేశీయ యూరియా ఉత్పత్తి కూడా ఆశించిన స్థాయిలో



లేదు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి 1,69,325 టన్నులను కేటాయిస్తే.. 1,06,852 టన్నుల మేర సరఫరా జరిగింది. ఇది కూడా యూరియా కొరతకు కారణమే" అని ఆయన వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు 9.80 లక్షల టన్నులు, ఆగస్టు నాటికి 8.30 లక్షల టన్నులను కేటాయించినా.. ఇప్పటికి 5.72 లక్షల టన్నులు రాష్ట్రానికి అందిందని, ఇంకా 2.58 లక్షల టన్నుల యూరియాను సరఫరా చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర బీజేపీ నేతలు వాస్తవాలను గ్రహించి, ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు.

బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు

యూరియా విషయంలో సోషల్‌మీడియాలో బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని బహిరంగ లేఖలో తుమ్మల మండిపడ్డారు. "రైతుల ముసుగులో బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. పీఏసీఎస్ కార్యాలయాల వద్ద చెప్పులు క్యూలైన్‌లో పెట్టిస్తున్నారు. మహిళలను క్యూలైన్‌లో నిలబెట్టి, సోషల్ మీడియాలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ఈ చర్యలతో శునకానందం పొందుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నానో యూరియా వాడకాన్ని పెంచాలని తుమ్మల కోరారు. "నానో యూరియాతో భూసారం దెబ్బతినదు. తక్కువ ఖర్చుతో రైతులకు మేలు జరుగుతుంది. పర్యావరణహితంగా ఉంటుంది" అని వివరించారు.

# 'బండి సంజయ్ సహా బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు'

కరీంనగర్

తెలంగాణలో బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారని సంచలన ఆరోపణలు చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. రాష్ట్రంలో బీజేపీ ఎంపీల గెలుపుపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. అలాగే, బీహార్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది అంటూ జోస్యం చెప్పారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బండి సంజయ్ సహా, బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు. ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నారు. మాకు తెలంగాణ బీజేపీ ఎంపీల గెలుపుపై అనుమానాలున్నాయి. ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాస్తాం. మా నిజామాబాద్ జిల్లాలోనూ దొంగ ఓట్లున్నాయి. అది నేను నిరూపిస్తాను. మహారాష్ట్రలో కోటి దొంగ ఓట్లు నమోదు చేశారు. నిజామాబాద్‌లోనూ మహారాష్ట్ర ప్రజలకు ఓట్లు ఉన్నాయి. కరీంనగర్‌లోనూ ఓ డబల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. ఓట్లు చోరీ చేసే అవసరం కేవలం బీజేపీకే ఉంది. బీహార్ ఎన్నికల్లోనూ అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రజల్ని చైతన్యపర్చేందుకే రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. రాహుల్ పాదయాత్రకు అనూహ్య స్పందన వస్తోంది. బీహార్‌లో కాంగ్రెస్ ప్రభంజనం రాబోతుంది అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



## ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ శాసనసభ

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికవడం సాధారణ విషయం కాదు. ఆయన స్పీకర్‌గా ఉన్నప్పుడే 1929లో భగత్‌సింగ్, భటుకేశ్వర్ దత్ వలస పాలనను వ్యతిరేకిస్తూ సెంట్రల్ అసెంబ్లీలో బాంబులు విసిరారు. అప్పుడు కూడా ఆందోళన చెందకుండా ఆయన సమయస్ఫూర్తితో వ్యవహరించారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొనే తెలంగాణ శాసనసభను నడుపుతున్నాం' అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాశ్ కూడా పాల్గొన్నారు.

## కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించాలి

-మొదటిపేజీ తరువాయి

'ఫోన్ ట్యాపింగ్' కేసు నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజామాబాద్‌లో సోమవారం భాజపా బూత్‌స్థాయి కార్యకర్తల సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. 'కాంగ్రెస్ నేతలు, దళారులు రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. 19 నెలలు గడిచినా రాష్ట్రవ్యాప్తంగా 73 ఇళ్లు మాత్రమే తుది దశలో ఉన్నాయి. ఓడిపోతామన్న భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించడం లేదు' అని రామచందర్‌రావు ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కేసీఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చాక 18 లక్షల ఓట్లు గల్లంతయ్యాయనే ప్రచారం జరిగిందని, అప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దీనిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. భాజపాలో చేరారనే కోపంతో కొందరు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ నాయకులు రద్దు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమరయ్య, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్, మోదీల మధ్య లోపాయికారీ ఒప్పందం




-మొదటిపేజీ తరువాయి

సోమవారం మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు భారాసలో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "గతంలో భారత రాష్ట్ర సమితి హయాంలో నిర్మించిన భవనాలను, నిర్మాణాలను ప్రారంభించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉత్సాహం చూపుతున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సోమవారం సీఎం ప్రారంభించిన భవనాలకు గతంలో కేసీఆర్ పునాదులు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా.. గోదావరి నీళ్లను ఏపీకి ధారాదత్తం చేస్తున్నారు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే ఏపీకి, తమిళనాడుకు లబ్ధి చేకూర్చేలా రేవంత్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారు. రాష్ట్రంలో యూరియా కొరతతో ఒకవైపు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే.. మరోవైపు సినిమా వాళ్లతో ముఖ్యమంత్రి సమావేశాలు పెట్టుకున్నారు. సీఎంపై మాట పడకుండా భాజపా కాపాడుతోంది. రేవంత్, మోదీ.. ఇద్దరూ కలిసి రాహుల్‌ను దెబ్బతీయడం ఖాయం. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను భాజపా ఎంపీలు ప్రశ్నించడం లేదు. కానీ, కేసీఆర్‌పై మాత్రం విమర్శలు చేస్తున్నారు. అమృత్, హెచ్‌సీయూ భూముల కుంభకోణాలపై ఆధారాలతో ఫిర్యాదు చేసినా.. కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పరిశ్రమలు, పెట్టుబడులు, విభజన హామీల అమలు.. అన్నింటిలోనూ తెలంగాణకు భాజపా తీరని అన్యాయం చేసింది. లక్షల ఉద్యోగాలు కల్పించే ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసింది. హైదరాబాద్‌లోని డిఫెన్స్ కారిడార్‌ను బుందేల్‌ఖండ్‌కు తరలించింది. కేన్స్, మైక్రాన్ వంటి సంస్థల రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులనూ గుజరాత్‌కు తరలించుకుపోయారు. తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల, వైద్య కళాశాల, ఐఐఎం కూడా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇవ్వలేదు. పసుపు బోర్డును చిన్న గదికి పరిమితం చేసింది. కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు. అందుకే కాంగ్రెస్, భాజపాల మోసాలను ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిప్పికొట్టాలి. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను గెలిపించుకోవాలి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. అంతకుముందు మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాన్సువాడకు చెందిన పలువురు భారత రాష్ట్ర సమితి నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఒంటరి అయ్యారని, రానున్న ఎన్నికల్లో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేయాలని కేటీఆర్ కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్.కృష్ణయ్య దీక్ష

రాంనగర్



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ఒకరోజు సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'19 నెలలుగా బీసీ రిజర్వేషన్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42% రిజర్వేషన్లు అంటూ హామీ ఇచ్చి ఇప్పుడు పార్టీ తరఫున 'బీ–ఫారమ్' అంటూ కొత్త డ్రామాకు తెరలేపుతోంది. ఒక పార్టీ బీసీలకు అవకాశం ఇస్తే ఇంకొక పార్టీ అగ్రకులాలకు, డబ్బున్న వాళ్లకు టికెట్ ఇస్తుంది. ఇంకొందరు డబ్బున్న అగ్రకులాల వ్యక్తులు స్వతంత్రులుగా పోటీ చేస్తారు. అలాంటప్పుడు బీసీలకు న్యాయం ఎలా జరుగుతుంది? రిజర్వేషన్ల అమలుకు అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నా ఆ దిశగా ప్రయత్నాలు చేయకుండా కేంద్రంపై నెట్టి తప్పించుకోవాలని రేవంత్ సర్కార్ చూస్తోంది' అని కృష్ణయ్య విమర్శించారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవంతో చెలగాటమాడితే ఊరుకునేదిలేదన్నారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని, 42% రిజర్వేషన్లు అమలయ్యేవరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ నాయకులు ఆనంద్‌గౌడ్, అరుణ్ యాదవ్, నీల వెంకటేశ్, బాలరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం, సీఎంలు జైళ్ల నుంచి పాలిస్తారా?

దిల్లీ

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు జైళ్ల నుంచి ప్రభుత్వాలను నడపవచ్చా? కారాగారాలను కార్యాలయాలుగా మార్చుకొని పీఎం, సీఎం పరిపాలించడం ప్రజాస్వామ్యానికి శోభనిస్తుందా అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. నేతలు జైల్లోఉంటే ఫైళ్లు పట్టుకుని వాటిపై ఆదేశాల కోసం క్యాబినెట్ కార్యదర్శి, ముఖ్యకార్యదర్శులు, డీజీపీలు జైళ్లకు తిరగాలా? ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని ప్రపంచం గౌరవిస్తుందా? అని నిలదీశారు. ప్రజా జీవితంలో ఇంతటి సిగ్గుమాలిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరన్నారు. జైలుకెళ్లిన ఎంతోమంది నేతలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేశారని, అక్కడినుంచే పరిపాలించే కొత్త సంప్రదాయం అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు మంత్రుల నుంచి మొదలైందని విమర్శించారు. వీటిని అరికట్టడానికే.. తీవ్ర నేరాభియోగాలున్న కేసుల్లో జైలుకెళ్లి 30 రోజుల్లోపు బెయిల్ పొందలేకపోయినవారి పదవులు వెంటనే పోయేలా బిల్లు తెచ్చామని చెప్పారు. సోమవారం ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..



**ఒక వ్యక్తి జైలుకెళ్తే ప్రభుత్వాలేమీ కూలవు**

ఏదైనా బిల్లును పార్లమెంటు ముందుకు తెచ్చేటప్పుడు ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాలి? అలా ప్రయత్నించడం మంచిదా? అది ప్రజాస్వామ్యమా? పార్లమెంటు ఉన్నది గొడవల కోసమా? దేశంలో ఎన్డీయే ముఖ్యమంత్రుల సంఖ్య ఎక్కువ. అందువల్ల ఈ బిల్లు విపక్షాల ముఖ్యమంత్రుల కోసమేననే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎన్డీయే ముఖ్యమంత్రులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుకావన్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించడమే. మంత్రులు, ముఖ్యమంత్రులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదుచేస్తే హైకోర్టులు, సుప్రీంకోర్టు చూస్తూ కూర్చోవు. బెయిల్ రాకపోతేనే పదవి వదులుకోవాల్సి వస్తుంది. కేసు కారణంగా ముఖ్యమంత్రి తన పదవి కోల్పోయినా వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీకి సభలో మెజార్టీ ఉంటుంది కాబట్టి ప్రభుత్వం కొనసాగుతుంది. ఒకవ్యక్తి జైలుకెళ్లినంతమాత్రాన ప్రభుత్వాలేమీ కూలవు. అయిదేళ్లకు మించి శిక్షపడటానికి అవకాశం ఉన్న తీవ్రమైన కేసుల్లోనే పదవి నుంచి దిగాల్సి వస్తుంది తప్పితే చిన్నచిన్న ఆరోపణలతో కాదు. ప్రజాప్రతినిధికి ఏదైనా కేసులో రెండేళ్లకు మించి శిక్షపడితే వారి పదవి దానంతట అదే రద్దవుతుంది. ఉన్నత న్యాయస్థానాల్లో ఉపశమనం లభిస్తే సభ్యత్వ పునరుద్ధరణ జరుగుతుంది. ఆప్ చెప్పే అబద్ధాలు నమ్మొద్దు. ఎంతోమంది మంత్రులు, ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన తర్వాతే జైలుకుపోయారు. రాజీనామా చేయకుండా పదవుల్లో కొనసాగే పోకడ ఇప్పుడే ప్రారంభమైంది. దిల్లీ ముఖ్యమంత్రి, మంత్రులు, తమిళనాడు మంత్రులు ఈ కొత్త సంస్కృతికి నాంది పలికారు.

**అవినీతిపరుల్ని కౌగిలించుకుంటున్న రాహుల్**

కేంద్రంలో యూపీఏ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న లాలూప్రసాద్‌యాదవ్‌కు శిక్ష పడినప్పుడు ఆయన సభ్యత్వం కోల్పోకుండా చేయడానికి నాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఆర్డినెన్సు తెచ్చింది. రాహుల్‌గాంధీ విలేకర్ల సమావేశంలో దానిని చించేశారు. కాంగ్రెస్ ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయాన్నే నాడు నైతికత ఆధారంగా ఎగతాళి చేశారు. అదే రాహుల్‌గాంధీ ఇప్పుడు బిహార్ ఎన్నికల్లో గెలవడానికి.. అవినీతి కేసుల్లో శిక్షపడినవారిని కౌగిలించుకుంటున్నారు. ఆర్డినెన్సును చించేయడం వెనుక ఔచిత్యమేమిటో చెప్పగలరా? మూడుసార్లు ఓడిపోవడంతో నైతికత పోయిందా? కేసుల నుంచి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి ఉన్న రక్షణ పరిధిలోకి ప్రధానమంత్రిని కూడా చేరుస్తూ ఇందిరాగాంధీ రాజ్యాంగ సవరణ చేపట్టారు. మోదీ మాత్రం ప్రధానమంత్రి పదవిలో ఉన్నవారు జైలుకెళ్లినా పదవి కోల్పోవాల్సిందేనన్న దృఢచిత్తంతో ఈ బిల్లు పరిధిలోకి పీఎంనీ చేర్చారు.

**బెయిల్ ఆలస్యం కాదు**

కొత్త చట్టం వచ్చాక నేతల బెయిళ్లలో జాప్యం జరగదు. ప్రజాప్రతినిధిని పదవి నుంచి తొలగించే నిబంధన ఉన్నందున కోర్టులు వెంటనే జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. ఇదివరకే ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన వెంటనే రాజీనామా చేయాల్సి వచ్చేది. బయటికొచ్చిన తర్వాత ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో చివరకు నైతికత ఆధారంగా రాజీనామాచేసి ఆతిశీని ముఖ్యమంత్రిని చేయాల్సి వచ్చింది. ఇప్పుడు మేం దానికి బదులుగా చట్టం తీసుకొస్తున్నాం. జైల్లో ఉండి ఎవ్వరూ ప్రభుత్వాన్ని నడపకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ఆడ్వాణీ, యడ్యూరప్ప, జార్జి ఫెర్నాండెజ్‌లాంటివాళ్లు నైతికత ఆధారంగా రాజీనామాలు చేశారు. వీరెవ్వరూ జైలునుంచి పరిపాలించలేదు.

బెయిల్ పిటిషన్లు కోర్టుల్లో సుదీర్ఘకాలం సాగవు. నా కేసు (సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్) తప్పితే ఇతర ఏ బెయిల్ కేసూ సుప్రీంకోర్టులో అయిదు రోజులకు మించి సాగలేదు. బెయిల్ పొందిన వెంటనే నాయకులు తమ పదవులు స్వీకరించొచ్చు. జైల్లో ఉన్నప్పుడు మాత్రమే అక్కడినుంచి పాలన కొనసాగించడానికి వీల్లేదన్నదే బిల్లు ప్రధానోద్దేశం. 30 రోజులకు బదులు 40 రోజులకు బెయిల్ వస్తే 41వ రోజు మళ్లీ పదవి పొందొచ్చు. అభద్రతకు గురికావాల్సిన అవసరంలేదు. ప్రాథమిక విచారణ, ఎఫ్ఐఆర్ నమోదు, సమన్ల జారీ, విచారణలాంటి ఏ దశలోనైనా కోర్టుల నుంచి స్టే తెచ్చుకోవచ్చు. అరెస్టయిన వెంటనే బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**రెండేళ్లు గుజరాత్ బయటే ఉన్నాను**

న్యాయమూర్తి జస్టిస్ ఆఫ్తాబ్ ఆలం మా ఇంటికి ఎప్పుడూ రాలేదు. ఆ అవసరమూ రాలేదు. ఆదివారం కోర్టును ప్రత్యేకంగా సమావేశపరిచి నా బెయిల్ దరఖాస్తు విచారించారు. నాడు నేను గుజరాత్ హోంమంత్రిగా ఉన్నాను కాబట్టి సాక్షులను ప్రభావితం చేయొచ్చని దర్యాప్తుసంస్థ అనుమానం వ్యక్తంచేయడంతో బెయిల్‌పై కోర్టు నిర్ణయం తీసుకునేవరకూ నేను రెండేళ్లు గుజరాత్ బయటే ఉన్నాను. దేశచరిత్రలో ఎన్నడూ ఎవరి బెయిల్‌పైనా రెండేళ్లు విచారణ జరిగిన దాఖలా లేదు. జస్టిస్ ఆలం దయవల్ల నా బెయిల్ దరఖాస్తు రెండేళ్లు నడిచింది. తాజా బిల్లు ఆమోదం పొందుతుందని నమ్మకం ఉంది. జేపీసీ అధ్యక్షుడి ఎంపిక తర్వాత నివేదిక రావడానికి ఎంత సమయం పడుతుందన్నది తెలుస్తుంది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో దీన్ని తీసుకొస్తాం.

**నక్సలిజం మరో 20 ఏళ్లు సాగడానికి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పే కారణం**

దిల్లీ: అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డంకిగా మారిన మావోయిస్టుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి గిరిజనులు ఏర్పాటు చేసుకున్న సల్వాజుడుంని రద్దుచేసి.. కొన ఊపిరితో ఉన్న నక్సలిజం మరో రెండు దశాబ్దాలు కొనసాగడానికి దోహదం చేసింది ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పేనని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి ఆరోపించారు. సోమవారం ఏఎన్ఐ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్య చేశారు. "జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నక్సల్ అనుకూలమని నేను ప్రత్యేకంగా చెప్పలేదు. ఆదివాసీల ఆత్మరక్షణకోసం ఉన్న వ్యవస్థను ఆయన సమాప్తం చేశారు. దానివల్లే నక్సలిజం మరో రెండు దశాబ్దాలకు పైగా సాగింది. అది ఆయన తీర్పేనని సుప్రీంకోర్టు రికార్డులే చెబుతున్నాయి. నక్సల్స్ కారణంగా దెబ్బతిన్న పాఠశాలల్లో సీఆర్‌పీఎఫ్, ఇతర భద్రతా బలగాలు ఉంటే రాత్రికి రాత్రి ఉత్తర్వులు జారీచేసి వారిని బయటికి పంపించేశారు. ఆ సమయంలో భద్రతా దళాలపై చాలాచోట్ల దాడులు జరిగాయి. కచ్చితంగా ఆ తీర్పుతో మావోయిస్టులకు రక్షణ లభించింది. దేశభద్రతపై ఎంపీలు ఆలోచించాల్సి ఉంది" అని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కు ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండటం మైనస్ పాయింటేమీ కాదన్నారు. తమిళనాడు ఎన్నికల్లో ఖాతా తెరవడానికే ఆ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారనడంలో నిజంలేదన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామాకు అనారోగ్యమే ప్రధానకారణమని అమిత్ షా పేర్కొన్నారు.

## ఒత్తిడి పెరిగినా భరిస్తాం..



అహ్మదాబాద్

'మనపై ఒత్తిడి పెరుగొచ్చు. కానీ, మనం దాన్ని భరిద్దాం' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి భారత్ వస్తువులపై అమెరికా 50% సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోదీ సోమవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పలు పథకాలను ప్రారంభించి.. రోడ్‌షో నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. రైతులు, పశు పోషకులు, చిన్న పారిశ్రామికవేత్తల ప్రయోజనాల విషయమై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎవరి పేర్లు ప్రస్తావించకుండానే ఆర్థిక ప్రయోజనాల చుట్టూ ప్రపంచ రాజకీయాలు తిరుగుతున్నాయన్నారు. రక్షణ, శక్తికి మారుపేరుగా నిలిచిన 'సుదర్శన చక్రధారి శ్రీకృష్ణుడు.. జాతీయోద్యమంలో రాట్నంపై నూలు వడికి స్వదేశీ దుస్తులు వాడాలన్న మహాత్మాగాంధీ బాటలో భారత్ సాధికారత సాధించిందని మోదీ చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో సైనికుల ధైర్యం, గాంధీజీ మార్గం ప్రతిబింబించిందని ఆయన తెలిపారు. కానీ, 60–65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. దిగుమతి కుంభకోణాలకు పాల్పడేందుకు విదేశాలపై దేశం ఆధార పడేలా చేసిందన్నారు. గాంధీజీ బోధించిన ముఖ్య సూత్రాలను కాంగ్రెస్ పార్టీ గాలికొదిలేసిందని, ఆత్మను చిదిమేసి దశాబ్దాలుగా అధికారంలోకి రావడానికి ఆయన పేరును వాడుకుంటుందని మోదీ ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా, భారత్, పసిఫిక్ ద్వీప దేశం ఫిజీ మధ్య ఏడు అంశాలపై ఒప్పందాలు కుదిరాయి. మూడు రోజుల పర్యటనకుగాను ఫిజీ ప్రధాని సితివేని రబూకా ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్నారు.

## విధానపరమైన లోపాలుంటే... మరణ దండనను సవాల్ చేయవచ్చు



దిల్లీ

కేసు విచారణలో విధానపరమైన లోపాలుంటే తనకు విధించిన మరణ దండనను దోషి సవాల్ చేయవచ్చని, రాజ్యాంగ అధికరణం 32 అందుకు అనుమతిస్తుందని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. 2008లో నాగ్‌పుర్‌లో నాలుగేళ్ల చిన్నారిపై హత్యాచారానికి పాల్పడిన కేసులో మరణ దండనను ఎదుర్కొంటున్న దోషి వసంత్ సంపత్ అభ్యర్థనను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం సోమవారం అనుమతించింది. మరణ దండనను విధించడానికి ముందు నిందితుడి మానసికస్థితిపై నివేదికను తెప్పించుకుని ట్రయల్ కోర్టు పరిశీలించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఓ తీర్పు సందర్భంగా స్పష్టం చేసింది. ఈ విషయంలో నిందితుల హక్కులకు భంగం కలిగితే మరణ దండన ఖరారైన కేసులనూ తిరిగి పరిశీలించడానికి అధికరణం 32 అవకాశం కల్పిస్తుందని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. దోషి పిటిషన్‌ను విచారణ జాబితాలో చేర్చడానికి సంబంధించి సీజేఐ అనుమతి కోసం పంపిస్తున్నట్లు తెలిపింది.

**సెఫాలజిస్ట్ సంజయ్‌ను అరెస్టు చేయవద్దు**

మహారాష్ట్ర ఓటర్ల జాబితాలపై దుష్ప్రచారం చేశారని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం (ఈసీ) పెట్టిన రెండు కేసుల్లో అరెస్టు నుంచి సెఫాలజిస్ట్ సంజయ్ కుమార్‌కు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. ఆయనను నిర్బంధించరాదంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎన్.వి.అంజరియా ధర్మాసనం సోమవారం ఆదేశాలిచ్చింది. ఓటర్ల జాబితాపై సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టులను సంజయ్ కుమార్ తొలగించడంతో పాటు బహిరంగ క్షమాపణ కూడా చెప్పారని ఆయన తరఫు న్యాయవాదులు ధర్మాసనానికి తెలిపారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు(2024), అసెంబ్లీ ఎన్నికలు (2025) మధ్య కాలంలో కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో అసాధారణ స్థాయిలో హెచ్చు తగ్గులు ఉన్నాయంటూ ఈ నెల 17న తాను పెట్టిన రెండు పోస్టుల్లోని పొరపాటును వెంటనే గ్రహించి తొలగించానని సంజయ్ కుమార్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలపై దుష్ప్రచారం చేసే ఉద్దేశం తనకు లేదని సెంటర్ ఫర్ ద స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సీఎస్‌డీఎస్)కు చెందిన పరిశోధన విభాగం 'లోక్‌నీతి' కో–డైరెక్టర్ వివరించారు. తనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని అభ్యర్థించారు.

**నిందితుడిని నిర్దోషిగా తేల్చినప్పటికీ నేర బాధితులు అప్పీల్‌కు వెళ్లవచ్చు**

విచారణలో నిందితుడిని కోర్టు నిర్దోషిగా తేల్చినప్పటికీ నేర బాధితులు, వారి వారసులు తమకు సరైన న్యాయం జరగలేదని అప్పీల్‌కు వెళ్లవచ్చని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ దోషిగా తేల్చి విధించిన శిక్ష తక్కువగా ఉందని, సరైన పరిహారం లభించలేదని నేర బాధితులు భావించినా కూడా అప్పీలు చేయవచ్చని తెలిపింది. తనకు అన్యాయంగా శిక్ష విధించారని నిందితుడు ఎలాగైతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయో....నేర బాధితులు కూడా నేరశిక్షాస్మృతిలోని సెక్షన్ 372 ప్రకారం అప్పీలు చేయవచ్చని వివరించింది. కేసు విచారణ సమయంలో నేర బాధితులు మరణిస్తే వారి వారసులు దానిని కొనసాగించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

# గగనసింహాలకు బై బై!

-మొదటిపేజీ తరువాయి

వాయుసేన సిద్ధమైంది. 23వ పాంథర్ స్క్వాడ్రన్ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విధుల నుంచి రిటైర్‌కానుంది. సెప్టెంబర్ 26న చండీగఢ్‌లో భావోద్వేగ వీడ్కోలు కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో మిగ్%–%21 యుద్ధవిమానాల ప్రస్థానంలోని కొన్ని ముఖ్య ఘట్టాలపై ఓసారి విహంగవీక్షణం చేద్దాం..



**1960 దశకంలో భారత్‌కు ఆగమనం..**

1963లో తొలిసారిగా రష్యా నుంచి భారత్ వీటిని కొనుగోలుచేసింది. తొలినాళ్లలో యుద్ధాల్లో విజయాలకు బాటలువేస్తూ మిగ్–21 విమానాలు తమకు ఏవీ సాటిలేవని నిరూపించుకున్నాయి. దాదాపు 870కిపైగా మిగ్ విమానాలు వాయుసేనలో వివిధ దశల్లో తమ అమూల్యమైన సేవలు అందించాయి. భారత వాయుసేనలో చేరిన తొలి సూపర్‌సోనిక్ ఫైటర్‌జెట్‌లుగా మిగ్–21ను చెప్పొచ్చు. గాల్లో చురుగ్గా కదలడం, అత్యధిక వేగాన్ని అందుకోవడం దీని ప్రత్యేకత. మిగ్‌ల–21 యుద్ధ విమానాలు అనేక ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించాయి. 1965, 1971 యుద్ధాల్లో భారత చిరస్మరణీయ విజయాల వెనుక మిగ్ విమానాల కీలకపాత్ర ఉంది.

**అసమాన రికార్డ్**

మిగ్%–%21 రకం విమానాలు భారత్‌లోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో కీలక వైమానిక బాధ్యతలు నిర్వర్తిస్తున్నాయి. విశ్వవ్యాప్తంగా అత్యధికంగా ఉత్పత్తయిన యుద్ధవిమానాల్లో ఒకటిగానూ ఇది రికార్డ్ సృష్టించింది. ఇప్పటిదాకా 60కిపైగా దేశాల్లో ఏకంగా 11,000 మిగ్‌లను తయారుచేశారు. ఇది సెకన్‌కు 250 మీటర్‌ల వేగంతో నిట్టనిలువుగా కూడా ప్రయాణించి శత్రు దేశాలను భయభ్రాంతులకు గురి చేయగలదు.

**గవర్నర్ భవనంపై భీకర దాడి**

1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పాకిస్తాన్ సేనలపై భారత్ మిగ్%–%21 యుద్ధవిమానాలు విరుచుకుపడిన తీరు ఎవరూ మర్చిపోరు. ముఖ్యంగా ఆనాడు డిసెంబర్ 13వ తేదీన ఢాకాలోని గవర్నర్ అధికార భవనంపై మిగ్%–%21 బాంబులతో దాడిచేసింది. దెబ్బకు జడుసుకున్న గవర్నర్ మరుసటి రోజే పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత రోజే 93,000 మంది పాక్ సైనికులు భారత సైన్యం ఎదుట లొంగిపోయారు. 1999లోనూ కార్గిల్ యుద్ధంలో మిగ్‌లు సత్తా చాటాయి. ఆపరేషన్ సఫేద్‌సాగర్‌లో భాగంగా ఆనాడు పాకిస్తానీ అట్లాంటిక్ విమానాన్ని మిగ్ ఒక్క దెబ్బతో నేలమట్టంచేసింది. అత్యంత శక్తివంతమైన ఎఫ్%–%16ను సైతం నేలకూల్చి 2019 ఏడాదిలో మిగ్ పత్రికల పతాక శీర్షికలకెక్కింది. మిగ్%–%21 పాతబడినాసరే అందులోని కొన్ని సాంకేతికతలు అత్యంత అధునాతనమైనవి. కంటికి కనిపించని సుదూర లక్ష్యాలపైనా దాడి చేసేలా రాడార్, తదితర సాంకేతికతలు దీని సొంతం.

**ఎగిరే శవపేటికలుగా అపకీర్తి**

తొలినాళ్లలో విజయ చిహ్నాలు గా చెలరేగి పోయిన ఈ విమానాలు కాలం గడిచేకొద్దీ పాతబడిపోయి ప్రాణాంతకంగా తయార య్యాయి. కాలం చెల్లిన మిగ్‌లను ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారనే విమర్శలూ ఎక్కువయ్యాయి. సుఖోయ్, రఫేల్, తేజస్ వంటి యుద్ధ విమానాల రాకతో వీటి అవసరం సైతం తగ్గిపోయిందని వైమానిక రంగ నిపుణులు అభిప్రాయపడు తున్నారు. భారత వాయుసేన ఆధ్వర్యంలోని 872 మిగ్ విమానాల్లో 482 పలు ప్రమాదాల్లో నేలకూలాయని పుష్కరకాలం క్రితం నాటి రక్షణమంత్రి ఏకే ఆంటోని పార్లమెంట్‌లో చెప్పారు. భారత వాయుసే నలో అత్యధికంగా కూలిపో యిన యుద్ధవిమానాలుగా ఇవి అపకీర్తిని మూటగట్టుకున్నాయి. 1963లో తొలిసారిగా ఎక్కడైతే భారత వాయుసేనలోకి వీటిని తీసుకుని జాతికి అంకితం చేశారో అదే వైమానిక స్థావరంలో వీటికి తుది వీడ్కోలు పలకనున్నారు.

## ఈ వయస్సులోను నాగార్జున ఇంత బిజీనా.. ఒకవైపు షోస్, మరోవైపు సినిమాలు



కెరీర్‌ని ఎప్పుడు ఎలా మలచుకోవాలో నాగార్జునకి తెలిసినంతగా ఎవరికి తెలియకపోవచ్చు. ఆయన ఫ్లాపులు వచ్చిన అధైర్యపడరు. ఈ వయస్సులోను కూడా ఉత్సాహంగా సినిమాలు, టీవీ షోస్, యాడ్స్‌తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ ఏడాది మల్టీ-స్టారర్ ప్రాజెక్టులు, పవర్‌ఫుల్ పాత్రలతో తెరపై ఆకట్టుకుంటూ, వెర్సటైల్ యాక్టింగ్‌తో సత్తా చాటుతున్నారు నాగ్. హీరోగా కాకుండా సపోర్టింగ్ పాత్రలు చేసిన కూడా అవి ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది నాగార్జున కుబేర, కూలీ చిత్రాలతో ప్రేక్షకులని పలకరించగా, కుబేరలో పాజిటివ్ షేడ్స్ ఉన్న దీపక్ పాత్రలో నటించారు. కూలీ లో మాత్రం పవర్ ఫుల్ నెగటివ్ రోల్ సైమన్ గా కనిపించారు. స్టార్డమ్‌ను పక్కన పెట్టి, ఇతర హీరోల సినిమాల్లో ముఖ్యమైన పాత్రలు చేయడమంటే చిన్న విషయం కాదు. కానీ నాగార్జున ఆ ఛాలెంజ్ స్వీకరించి సత్తా చాటుతున్నారు. ఈ రెండు పాత్రల ద్వారా ఆయనకు టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీల్లోనూ మార్కెట్ పెరిగింది. ఇప్పుడు నాగార్జున తన కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోయే 100వ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఓ టాక్ షోలో మాట్లాడిన నాగార్జున, తన 100వ సినిమాకు తమిళ డైరెక్టర్ కార్తీక్ ను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ సినిమా త్వరలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఇది యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కబోతోంది. “కింగ్ 100” అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు నాగార్జున బిజీ షెడ్యూల్ ఇక్కడితోనే ఆగలేదు. బిగ్ బాస్ సీజన్ 9 కు కూడా హోస్ట్‌గా కూడా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్‌లో ఇది మొదలు కానుంది. ఒకవైపు రియాలిటీ షో షెడ్యూల్, మరోవైపు సినిమా షూటింగ్.. రెండింటినీ సమాంతరంగా నిర్వహించేందుకు నాగార్జున ప్లాన్ చేసుకున్నట్టు తెలుస్తుంది. మొత్తానికి 2025లో నాగ్ బిజీయెస్ట్ స్టార్‌గా మారారు. నాగార్జున తన 100వ సినిమాలో చాలా డైనమిక్ పాత్రలో కనిపించనున్నారట. ఎమోషన్స్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్నీ కలగలిసిన ఈ చిత్రం ఆయన కెరీర్‌కు మైల్ స్టోన్‌గా మారాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## బాలీవుడ్‌లో చాలా తక్కువ పారితోషికం.. పెద్ద సినిమాల్లో ఛాన్సుల్లేవ్!

హీరోయిన్ సిమ్రాన్ ఇండస్ట్రీకి వచ్చి నేటి(ఆగస్టు 25)కి 30 ఏళ్లు పూర్తవుతుంది. హర్‌జై అనే హిందీ చిత్రంతో 1995లో కెరీర్ ప్రారంభించింది సిమ్రాన్. బాలీవుడ్‌లో కన్నా సౌత్‌లోనే ఎక్కువ స్టార్‌డమ్ తెచ్చుకుంది. తెలుగు, తమిళ భాషల్లో అనేక సినిమాలు చేసింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీలో నేను గుల్మోహర్ అనే సినిమా చేశాను. ఆ మూవీ టీమ్ అంతా కూడా చాలామంచివారు. అదే సమయంలో మరో ప్రాజెక్ట్ కూడా చేశాను. కానీ, అక్కడ ఎవరితోనూ కనెక్ట్ కాలేకపోయాను. పైగా ఇక్కడ పాత్రకు నేను సూట్ అవుతానా? లేదా? అని లుక్ టెస్ట్ చేస్తుంటారు. అందుకు నేను అభ్యంతరమేమీ చెప్పను. ఓకే కానీ, కొందరు నాగురించి తెలియక.. పాత్రకు సరిపోతానో? లేదోనని వీడియో చేసి పంపించమంటారు. అంతేకాకుండా.. సౌత్ ఇండస్ట్రీలో ఇచ్చే రెమ్యునరేషన్‌లో పదో వంతు మాత్రమే చెల్లిస్తారు. అందుకే నా గురించి పూర్తిగా తెలుసుకున్నవారి దగ్గరే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. టూరిస్ట్ ఫ్యామిలీ తర్వాత చిన్న, మధ్య తరహా సినిమా అవకాశాలు చాలానే వచ్చాయి. అందులోనూ మహిళా ప్రాధాన్యత ఉన్న స్క్రిప్టులే ఎక్కువ! కానీ, పెద్ద ప్రొడక్షన్ హౌస్ నుంచి, బడా దర్శకనిర్మాతల నుంచి మాత్రం ఒక్క ఆఫర్ కూడా రాలేదు. నా కెరీర్‌లో చాలా హిట్లు ఉన్నాయి. ఎంతోమంది యంగ్ టాలెంట్ నన్ను ఆదర్శంగా తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉంది అని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది సిమ్రాన్ ఫుల్ బిజీ. శబ్దంతో అలరించిన ఆమె గుడ్ బ్యాడ్ అగ్లీలో అతిథి పాత్రలో మెరిసింది. టూరిస్ట్ ఫ్యామిలీతో సూపర్ హిట్టు అందుకుంది. ప్రస్తుతం ద లాస్ట్ వన్ అనే మూవీలో యాక్ట్ చేస్తోంది. విక్రమ్ సరసన నటించిన ధ్రువ నక్షత్రం ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు.





## పెద్ది సినిమాను తిరస్కరించిన నటి

ప్రస్తుతం ఇండియాలోనే టాప్ స్టార్లలో ఒకడు రామ్ చరణ్. ఆర్ఆర్ఆర్ సినిమాతో అతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. అలాంటి హీరో సినిమాలో కీలక పాత్ర చేయమంటే ఏ నటి అయినా సంతోషంగా ఒప్పుకుంటుంది. కానీ మలయాళ నటి స్వశిక మాత్రం చరణ్ కొత్త చిత్రం పెద్ది కోసం అడిగితే నో చెప్పేసిందట. ఆ చిత్ర బృందం నుంచి తనను మళ్లీ మళ్లీ అడిగినా ఆ సినిమా చేయను అనేసిందట. ఇంత క్రేజీ ప్రాజెక్టులో నటించడానికి ఆమెకు వచ్చిన అభ్యంతరం ఏంటి అనిపించడం సహజం. ఐతే ఇందులో ఆమెకు ఆఫర్ చేసింది చరణ్ తల్లి పాత్ర అట.స్వశిక వయసు ప్రస్తుతం 33 ఏళ్లే. రామ్ చరణ్‌కేమో 40 ఏళ్లు వచ్చేశాయి. స్వశిక తమిళ, మలయాళ భాషల్లో కొన్ని మిడిలేజ్డ్ పాత్రలు చేసిన మాట వాస్తవం. ఆమె ఎక్కువగా క్యారెక్టర్ రోల్సే చేస్తోంది. అంత మాత్రాన చరణ్ కంటే ఏడేళ్లు తక్కువ వయసున్న అమ్మాయిని తనకు తల్లిగా నటించమని అంటే ఫీలవ్వకుండా ఉంటుందా? తాను ఇప్పుడే ఆ తరహా పాత్రలు చేయాలనుకోవడం లేదని.. అందుకే ఆ సినిమాకు ఎన్నిసార్లు అడిగినా ఓకే చెప్పలేదని స్వశిక వెల్లడించింది. స్వశిక 2009 నుంచి సినిమాల్లో నటిస్తోంది. తమిళంలో వాగై అనే చిత్రంతో ఆమె కథానాయికగా పరిచయం అయింది. తర్వాత తమిళం, మలయాళంలో పలు చిత్రాల్లో నటించింది. తెలుగులోనూ ఎటు చూసినా నువ్వే అనే చిన్న సినిమాలో నటించింది స్వశిక. ఐతే ఈ మధ్య తమిళం, మలయాళంలో ఆమె చేసిన కొన్ని క్యారెక్టర్ రోల్స్ బాగా క్లిక్ అయ్యాయి. ముఖ్యంగా సూరి హీరోగా చేసిన మామన్ చిత్రంలో ఆమె చేసిన అక్క పాత్రకు చాలా పేరొచ్చింది. అదే సమయంలో ఆమె తెలుగులోకి తమ్ముడు చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఇందులో అడవిలో ట్రక్కు నడిపే వెరైటీ పాత్రలో నటించింది స్వశిక. కానీ ఆ చిత్రం డిజాస్టర్ కావడంతో ఆమెకు తెలుగులో బ్రేక్ రాలేదు. చరణ్ సినిమాలో తల్లి పాత్ర చేస్తే మంచి పేరే వచ్చేదేమో కానీ.. అది తన వయసుకు తగ్గ పాత్ర కాకపోవడంతో నో చెప్పింది. ప్రస్తుతం తమిళంలో ఆమె సూర్య హీరోగా నటిస్తున్న కరుప్పు చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. తమిళం, మలయాళంలో ఆమె చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి.

## కూలీ, వార్ 2 చిత్రాలు ఆ చిన్న సినిమా ముందు తేలిపోయాయా.. ఇది కదా సక్సెస్ అంటే..




ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఒక కొత్త ట్రెండ్ నెలకొంది . పెద్ద హీరోలు, భారీ బడ్జెట్, గ్రాండియర్ సెట్‌లు, హైఎండ్ గ్రాఫిక్స్, పాన్ ఇండియా రిలీజ్‌లతో తెగ హంగామా చేస్తున్నారు. కానీ ఈ డిజైన్‌లో ఒక పెద్ద లోపం కనిపిస్తోంది, అదే “కథ”. సినిమాకు ప్రాణం కథే అయినా, ఈ మధ్యకాలంలో దాన్ని పక్కనబెట్టి మార్కెటింగ్ అండ్ మ్యాగ్నిట్యూడ్ మీదే ఫోకస్ పెరిగిపోతోంది. ఫలితంగా, వందల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు కథ లేకపోవడంతో డిజాస్టర్‌గా మిగులుతున్నాయి. అదే సమయంలో మంచి కథతో రూపొందిన చిన్న సినిమాలు మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆ కోవలోకే వస్తుంది సు ఫ్రమ్ సో. సు ఫ్రమ్ సో , ఓ కన్నడ హారర్ కామెడీ చిత్రం కాగా, ఆగస్టు 8న విడుదలైన ఈ సినిమా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చింది. పెద్ద హైప్ లేకుండా రిలీజైనప్పటికీ, సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే బలమైన మౌత్ టాక్‌ను సంపాదించింది. కేవలం రూ.6 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.35 కోట్లు వసూలు చేయడం గమనార్హం. అది కూడా ఎక్కువగా కన్నడ వెర్షన్ నుంచే. తెలుగులోనూ ఈ సినిమాకు భారీ స్పందన లభిస్తోంది. మూడు వారాలు దాటినా ఇంకా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. వార్ 2 (ఎన్టీఆర్ -హృతిక్ రోషన్ కాంబో) ,కూలీ (రజినీకాంత్ %-% నాగార్జున కాంబో) వంటి పాన్ ఇండియా బిగ్గీలను కూడా బాక్సాఫీస్ పరంగా పక్కకు నెట్టి సు ఫ్రమ్ సో చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేస్తుంది. రెండు భారీ పాన్ ఇండియా చిత్రాల నడుమ విడుదలైన ఈ చిత్రం లాభాల బాట పట్టడం నిజంగా గొప్ప విషయం. సు ఫ్రమ్ సో సినిమా విషయానికి వస్తే.. జెపి తుమినాడ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో జెపి తుమినాడ్, షనీల్ గౌతమ్, రాజ్ బి శెట్టి, ప్రకాష్ తుమినాడ్, సంధ్య అరకెరె లు కీలక పాత్రలు పోషించారు.అలాగే ఈ సినిమాని కన్నడలో శశిధర్ శెట్టి బరోడా, రవి రాయ్ కైలాస, రాజ్.బి. శెట్టి లు నిర్మించగా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ విడుదల చేసారు.. చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం మంచి విజయం సాధించడంతో ఇది కదా అసలైన సక్సెస్ అంటే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com